ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఏప్రిల్ 10, 2026 | సంపుటి - 22 | సంచిక 193 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

దోపిడీ ఉన్నంత కాలం

# పోరాటాలే..



## ప్రత్యక్ష ఎన్నికలలో నేను నిలువబోను

- ఆయుధం పట్టి పోరాటాలు చేశాం • ఎన్నో ఉద్యమాలకు నాంది పలికి • నాలుగు దశాబ్దాలుగా విజయాలే
- అంతిమ లక్ష్యం సుదీర్ఘంగా ఉంది • పార్టీలో కుల వివక్షతకు తావులేదు • "మావో" పార్టీని లీగల్ గుర్తించాలని పాలకుల దృష్టికి తీసుకెళ్లాం • అవమానాలకు గురవుతున్న పేదల గుండెల్లో "మావో" పార్టీ చిరస్మరణీయం
- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ తాజా మాజీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ

**గంగుల రాంగోపాల్**
**కోరుట్ల, ఏప్రిల్ 9(నినాదం):**

ప్రజలకు దోపిడీ ఉన్నంతవరకు మా పోరాటం ఉంటుందని,నాలుగు దశాబ్దాలుగా ఆయుధాన్ని పట్టుకొని పోరాతాలు చేశాం..ఎన్నో ఉద్యమాలకు మా పోరాటం నాంది పలికింది.. విజయాలే సాధించాం.. అంతిమ లక్ష్యం సుదీర్ఘంగా ఉందని, రూపాన్ని మార్చుకొని పోరాటాలు కొనసాగుతుందని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ తాజా మాజీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల పట్టణంలో గురువారం విలేకరుల తో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ తాజా మాజీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగానే "లీగల్ ఫ్రేమ్లో"పోరాటం కొనసాగుతుందని, ఆయుధాన్ని పట్టుకొని నాలుగు దశాబ్దాలుగా పోరాటాలు చేశాం..ఎన్నో ఉద్యమాలకు మా పోరాటం నాంది పలికిందని వెల్లడించారు. 2012వ సంవత్సరంలో గడ్డు స్థితికి వెళ్లిపోయిందని సమీక్షించుకున్నాంపార్టీలో కుల వివక్షతకు తావు లేదని "క్యాస్ట్ ఫీలింగ్స్" ఉండదని దేవుజీ అన్నారు. గడ్డు పరిస్థితిని అధిగమించడానికి పోరాట రూపాలు మారాయని దేవుజీ పేర్కొన్నారు. తెలంగాణ సమాజంలో అవమానాలకు గురవుతున్న పేదల గుండెల్లో మా పార్టీ చిరస్మరణీయంగా ఉంటుందని దేవుజీ స్పష్టం చేశారు, లొంగిపోవడం అంటూ ఉండదని, జయాపజయాలు అనేవి ఉంటాయన్నారు. మా పార్టీని లీగల్ పార్టీగా గుర్తించాలని పాలకుల దృష్టికి తీసుకెళ్లామని అయితే ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలువబోనని దేవుజీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టబద్ధంగా లీగల్ గా పనిచేస్తాం అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ తాజా మాజీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ వెల్లడించారు.





సెల్ఫీ పిచ్చి యువతుల

## ప్రాణాలు తీసింది

- జలపాతం వద్ద సెల్ఫీలు దిగుతూ ముగ్గురు మృత్యువాత
- మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స
- ఏపీలో అల్లూరి జిల్లాలో విషాదం

2

కేబుల్ టీవీ జర్నలిస్టుల

## సమస్యలు పరిష్కరించండి

- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి



**హైదరాబాద్, ఏప్రిల్ 9(నినాదం):**

కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జర్నలిస్టుల పెద్దన్న విరహత్ అలీ ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి ని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కలసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విరహత్ కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి సాధక బాధలను ప్రెస్ అకాడమీ చైర్మన్ కి వివరించారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ జేఏసీ కన్వీనర్లు బి నరసింహ చారి డా పోదిల వెంకట్ విద్యాసాగర్ పాషా మహేష్ కుమార్ ఉపాధ్యాయ రంజిత్ జర్నలిస్టులు వార్తల సేకరణలో పడుతున్న ఇబ్బందులను ఛానల్ ప్రసారమవుతున్న నెట్వర్క్ ఆపరేటర్ల నుండి వస్తున్న ఆర్థిక ఇబ్బందులను ఆయనకు వివరించారు. రాష్ట్ర స్థాయిలో 12 మందికి జిల్లా స్థాయిలో నలుగురికి చొప్పున పాత పద్ధతితోనే విలేకరులకు అక్రిడేషన్స్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి కేబుల్ టీవీ ఛానల్ జర్నలిస్టుల సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని జెఎసి నాయకులు తెలిపారు.



వరి కొనుగోలు

## మరో 2 నెలలు పెంచాలి

కేంద్రానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, (నినాదం):**

వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడవు పెంచాలని కోరారు.

2

## సామూహిక అత్యాచారం.. హత్య

ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన

**వరంగల్,ఏప్రిల్ 9(నినాదం):**

రాయపర్తి మండలంలో సామూహిక హత్యాచారం తీవ్ర కలకలం రేపింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై నలుగురు యువకులు హత్యాచారానికి పాల్పడ్డారు. తమ కుమార్తె(21)పై బుధవారం రాత్రి రావూరు తండాకి చెందిన నలుగురు అత్యాచారం చేశారని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు

# అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



కేసీఆర్ హయాంలోని పదేళ్ల వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువా రం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

**ఖమ్మం,ఏప్రిల్9(నినాదం):**

అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజ నం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణా ళిక బద్ధంగా క్రుషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

▸▸తరువాయి2లో..



మూడు రాష్ట్రాల్లో

# ముగిసిన పోలింగ్

- భారీగా పోలింగ్ శాతం నమోదు
- అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 9(నినాదం):**

అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

▸▸తరువాయి2లో..

పాక్‌ను ముందు పెట్టి

# అమెరికా నాటకం

**హర్మూజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ**

**లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్9(నినాదం):**

40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది.



ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .

- తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..
- సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి
- స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు
- ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు
- నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత
- కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం
- ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు

2



కెసిఆర్‌తో కలిసి

# పనిచేస్తా

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు చింతిస్తున్న జనం
- 27 నెలలుగా కాంగ్రెస్‌లో క్షోభ అనుభవించాను
- మీడియాతో మాజీమంత్రి జీవన్ రెడ్డి ఆవేదన

2

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

- రాజకీయాల్లో నిఖార్సయిన నేత • జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్ • జగిత్యాలలో జీవన్‌తో భేటీ

అవసరం లేని

గొల్లపల్లి రిజర్వాయర్

# ఎందుకు



- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతను ఎందుకు పూర్తి చేయలే
- సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు ప్రశ్న • పొంగులేటి కాదు..పొంగులాటీ
- బాంబులు పేలుతాయన్న బాంబులేటి • అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు • క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం

2

తెలంగాణలో

## మండుతున్న ఎండలు

ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

2



## వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

రబి 2024`25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025`26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒక□Tలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

## సామూహిక అత్యాచారం.. హత్య

ఆ తర్వాత అత్యంత పాశవికంగా ఆమెను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఉరి వేసి చంపేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితురాలు తీవ్ర రక్త స్రావంతో మృతిచెందిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్ధన్నపేటలో మార్చురీ ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

అల్లూరి : సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూల గుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆరఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## మావిగన్ పేరుతో మరో నాటకం

**ఇది చెబితేనే జనం నవ్వుకుంటున్నారు**

**జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత**

ఏలూరు :మావిగన' పేరు ఎత్తితే జనం నవ్వుకుంటున్నారని హోం మంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై అక్కసుతో ఇలా చేస్తున్నారని, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హోం మంత్రి విరుచుకుపడ్డారు. 'గత వైపీపీ హయాంలో కనీసం ఒక ఫైర్ ఇంజన్ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. తప్పు చేసిన వారి విషయంలో చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామన్నారు. అవగాహన లేని వాళ్ళు గతంలో ఇష్టానుసారంగా వ్యవహరించి కోర్టుల నుంచి మొట్టికాయలు వేయించుకున్నారని తెలిపారు. విజ్ఞత కలిగిన నాయకులు మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో అలాంటి తప్పులు చేయదలుచుకోలేదని హోం మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏదైనా చట్ట ప్రకారం చేయడమే తప్ప ఎక్కడా ఉదాసీనతగా వ్యవహరించదని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఉన్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. ఉదయం ఏలూరు చేరుకున్న హోం మంత్రికి ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులు, రెడ్డి అప్పలనాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూ.2 కోట్ల 72 లక్షలతో నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని అనిత ప్రారంభించారు. ఆపై పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.



# పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

**న్యూఢిల్లీ, నినాదం:**

ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబనాన్‌పై మిస్సెల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్ముజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని ప్రలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్ముజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా` ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించారు'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు. అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుంది. ఫర్వాలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

### సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి

అమెరికా`ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్`అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

### పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

**ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు**

అమెరికా`ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా`మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

IN THE COURT OF THE HON'BLE IST ADDITIONAL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
SOP.NO. 26 2026

Between:
Smt Pisipaty Syamala & 4 Others ... Plaintiffs
AND
The National Securities Depository Ltd & 2 others
To
All concerned ... Defendant No.3

The plaintiffs have instituted above suit for the relief of Succession under Section 372 of The Indian Succession Act for the equities/shares in the name of Late Pisipaty Satyanarayana Murthy who died on 01-01-2012, who is husband of Plaintiff No.1 and father of Plaintiffs No 2 to 5.

Above case stands posted to **24-04-2026** for the appearance of the defendants. If any person is having any right, claim or objection if any may appear before the above court at **10.30 A.M.** either in person or through their counsel on the date, month and year above mentioned failing which the court shall proceed with the case as per law.

K.S. KUMAR
K.SRINIVASAN
Secunderabad
Advocates
Date: 08 -04-2026
10-1-626/A, West Marredpally
Secunderabad-500026,
Mobile No. 9966971155.

## తెలంగాణలో మండుతున్న ఎండలు

హైదరాబాద్:
తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడి భగభగలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీలు పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మిగతా అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎండలు, వడగాలులతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5, నల్లగొండ జిల్లా నేరేడుగొమ్మలో 41.5, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 41.4, జనగామ జిల్లా పాలకుర్తిలో 41.2, వరంగల్ జిల్లా సంగెంలో 41.2, హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వెల్లడించింది. ప్రజలు బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత

**కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం**

**ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు**

టెలిఅవీవ్ : యుద్ధ లక్ష్యాలను సాధించడంలో ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు విఫలమయ్యారని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఆక్షేపించారు. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని రాజకీయ వైఫల్యంగా అభివర్ణించారు. యుద్ధ లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు తీవ్రంగా విఫలమయ్యారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతకు ప్రమాదకరమని యైర్ లాపిడ్ పేర్కొన్నారు. 'మన చరిత్రలో ఇంతటి రాజకీయ విపత్తు ఎన్నడూ జరగలేదు. అహంకారం, నిర్లక్ష్యం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం వల్ల నెతన్యాహు కలిగించిన రాజకీయ, వ్యూహాత్మక నష్టాన్ని పూడ్చడానికి మనకు సంవత్సరాలు పడుతుంది' అని ట్వీట్ చేశారు. సైన్యం తమకు అప్పగించిన పనులన్నీ పూర్తి చేసిందని, ప్రజలు కూడా అద్భుతమైన స్థైర్యాన్ని ప్రదర్శించారని, అయితే నెతన్యాహు రాజకీయంగా, వ్యూహాత్మకంగా విఫలమయ్యారని విమర్శించారు. తాను నిర్దేశిరచుకున్న లక్ష్యాలలో దేనినీ నెతన్యాహు సాధించలేకపోయారన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించడం లేదా తీవ్రంగా దెబ్బతీయడాన్ని నెతన్యాహు యుద్ధానికి ప్రధాన లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్‌కు అస్తిత్వ ముప్పుగా అభివర్ణించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని, ఇరాన్ పాలనను బలహీనపరచాలని, దాని మిత్ర బృందాల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకోవాలని నెతన్యాహు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు దారుణంగా విఫలమయ్యారని మాజీ ప్రధాని నాఫ్తాలి బెన్నెట్ విమర్శించారు. 'నాయకత్వం మనకు భ్రమలు కల్పించింది. వారి వాగ్దానాలన్నీ ఈ రాత్రి మన మోహం మీదే పేలిపోయాయి' అని బెన్నెట్ ట్వీట్ చేశారు. ఈ ఒప్పందం రాబోయే సంవత్సరాల పాటు ఇజ్రాయెల్ భద్రతను ప్రమాదంలో పడేసే ఒక సంపూర్ణ వైఫల్యం అని అభివర్ణించారు.

## అవసరం లేని గొల్లపల్లి రిజర్వాయర్ ఎందుకు

వనపర్తి :
పాలమూరు వలస జిల్లాగా మారటానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని సిద్దిపేట బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. గత బీఆరఎస్ ప్రభుత్వంలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేసి పాలమూరు` రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 80 శాతం పూర్తి చేశామని ఆయన చెప్పారు. మిగిలిన 20 శాతం పనులు చేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావటం లేదని ఎద్దేవా చేశారు. బీఆరఎస్ అధికారంలో ఉండుంటే పాలమూరు జిల్లా ఇప్పటికే పూర్తిస్థాయిలో సస్యశ్యామలం అయ్యేదని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా బీఆరఎస్ ప్రభుత్వం మార్చిందన్నారు. కానీ, రేవంత్ ప్రభుత్వంలో కాంట్రాక్టులు, కమీషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు పిల్లి అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అవసరం లేని గొల్లపల్లి` చీర్కపల్లి రిజర్వాయర్ ఎందుకు నిర్మిస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. జూరాల వద్ద పాలమూరు `రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేపట్టాలని తాను కోరుతున్నట్లు చెప్పారు. తమ పాలనలో ఈ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని గుర్తు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి గొప్పలు చేసినట్టు కేరళంలో పల్లకీ మోస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కిందని ఆగ్రహించారు. ఇప్పటికే మూడు రైతు బందులు ఎగ్గొట్టారని.. ఏ గ్రామంలోనైనా వంద శాతం రుణమాపీ జరిగిందా? అంటూ ప్రశ్నించారు. నాలుగు విడతల రైతు బందు వచ్చిందని రైతులు చెపితే తన పదవికి రాజీనామా చేస్తానని.. లేకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామాకు రెడీనా అంటూ సవాల్ విసిరారు. మొక్కజొన్నలు



కొనుగోలు చేయలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వంతో పోరాటం చేసి గొల్లపల్లి, చీర్కపల్లి గ్రామాలకు న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టే కేసులకు కార్యకర్తల భయపడాల్సిన పని లేదని.. రెండేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు. ఈసారి అధికారంలోకి వస్తానని సీఎం రేవంత్ పగటి కలలు కంటున్నారని.. ఆయన ఉంటే ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా రాదన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు.

### పొంగులేటి కాదు..పొంగులూటీ

పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యంగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

జగిత్యాల : ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడన్నారు. జగిత్యాల శివారులో బీఆరఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

## కెసిఆర్‌తో కలిసి రాష్ట్రం కోసం పనిచేస్తా

**జజగిత్యాల,ఏప్రిల్9(నినాదం):** తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆరఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆరఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆరఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆరఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆరఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆరఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు.

# ఒక యుద్ధం.. అనేక చేదు అనుభవాలు !

సంపాదకీయం

ట్రంప్, నెతన్యాహులు కలసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరాన్` నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బ తీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మూజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా వి□దకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

## గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

### పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష

హైదాబాద్ : రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక్రుష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్య మంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

# సాంకేతిక విప్లవమా! అదృశ్య భయమా?

**రోబోలను పనులను సులభతరం చేసే 'సహాయకులు'గా చూడాలా లేక ఇంట్లోనే తిరిగే 'అపరిచిత శత్రువులు'గానా? మార్చి 12, 2026న చైనాలోని షాంఘైలో ఒక 72 ఏళ్ల వృద్ధురాలిని సర్వీస్ రోబోట్ ఊహించని విధంగా వెంబడించడం, భయంతో ఆమెకు తీవ్రమైన గుండెపోటు రావడం కేవలం ఒక వివిక్త ఘటన కాదు, అంతర్జాతీయ స్థాయిలో రోబోటిక్ సేఫ్టీ టోకాల్స్‌పై తలెత్తిన అతిపెద్ద హెచ్చరిక. ఏఐ విప్లవం వెల్లువలా దూసుకొస్తున్న తరుణంలో, యంత్రాల వల్ల కలిగే మానసిక ఆందోళన మరియు శారీరక నష్టానికి అసలు బాధ్యులెవరు? స్మార్ట్ హోమ్స్ పేరుతో ఆహ్వానిస్తున్న యంత్ర మనుషులు రక్షణ కవచాలా లేక ప్రోగ్రామింగ్ లోపాలతో పొంచి ఉన్న ప్రాణాంతక ఆయుధాలా అనే ప్రశ్న ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉదయిస్తోంది. సామాన్యుడి ప్రాణాలకు భద్రత లేని సాంకేతికత ఎంత గొప్పదైనా వినాశనానికే దారితీస్తుందన్న చేదు నిజాన్ని ఘటన గుర్తు చేస్తోంది.**

అమెరికాలో ఎఫ్.డి.ఏ అనుమతి పొందిన 'డావిన్చి' వంటి వ్యవస్థల నుండి నేటి గృహోపకరణ రోబోల వరకు సాంకేతికత విస్తరించినా, భద్రత విషయంలో ఇంకా అపరిష్కృత ప్రశ్నలు మిగిలే ఉన్నాయి.

### లాభాల మధ్య దాగిన లోపాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ నిర్దేశించిన 'హ్యూమన్-రోబోట్ ఇంటరాక్షన్' భద్రతా ప్రమాణాల ఉల్లంఘన స్పష్టంగా కనిపిస్తోంది. రోబోట్‌లోని 'ఆబ్జెక్ట్ పర్సిస్టెన్స్' అల్గారిథమ్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా, వృద్ధురాలిని ఒక అడ్డంకిగా గుర్తించి పక్కకు వెళ్లాల్సింది పోయి, కదలికలను అనుసరించాల్సిన లక్ష్యంగా తప్పుగా అర్థం చేసుకుంది. జనవరి 2026లో విడుదలైన ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రోబోటిక్స్ నివేదిక ప్రకారం, గృహ అవసరాల కోసం వాడుతున్న రోబోట్లలో సెన్సార్ల వైఫల్యం వల్ల జరుగుతున్న ప్రమాదాలు గత ఏడాది కంటే 18 శాతం పెరిగాయి. 2020లో జామ, 2023లో యూరోపియన్ అసోసియేషన్ ఫర్ కార్డియో-థొరాసిక్ సర్జరీ ప్రచురించిన అధ్యయనాలు రోబోటిక్ సర్జరీలలో ఖచ్చితత్వాన్ని ప్రశంసించినప్పటికీ, అమెరికాలోని ఎఫ్.డి.ఏ మాడ్ డేటాబేస్ లో నమోదైన సాఫ్ట్‌వేర్ లోపాలు హెచ్చరికలు పంపిస్తున్నాయి. డేటా ఆధారితంగా చూస్తే, సరిగ్గా శిక్షణ లేని ఏఐ వ్యవస్థలు సమాజంలో 'డిజిటల్ గందరగోళాన్ని' సృష్టిస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### న్యాయపరమైన చిక్కులు

రోబోట్ తయారీ సంస్థ 'టెక్-బోట్ ఇండస్ట్రీస్' ప్రాథమిక విచారణలో యంత్రం చేసిన దాడి కాదని, బాధితురాలి అసాధారణ కదలికలు రోబోట్ సెన్సార్లను అయోమయానికి గురిచేశాయని కోర్టులో వాదిస్తోంది. అయితే, చట్టపరంగా చూస్తే యూరోపియన్ యూనియన్ ఏఐ యాక్ట్ - 2024, చైనా ఇటీవల అప్‌డేట్ చేసిన 'ఏఐ గవర్నెన్స్ రూల్స్-2025' ప్రకారం, హై-రిస్క్ ఏఐ వ్యవస్థల వల్ల కలిగే శారీరక లేదా మానసిక నష్టానికి తయారీదారులే 'స్ట్రిక్ట్ లయబిలిటీ' కింద పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఐ.సి.ఎమ్.ఆర్ 2023 మార్గదర్శకాల ప్రకారం అధునాతన సర్జరీలలో టెక్నాలజీ వినియోగం అవసరమేనని పేర్కొన్నా, నాణ్యతా ప్రమాణాలు ఉల్లంఘిస్తే కేవలం సాఫ్ట్‌వేర్ లోపం లేదా 'గ్లిచ్' అని సాకులు చెప్పి తప్పించుకోవడానికి వీల్లేదు. ప్రాథమిక డిజైన్ లోపంగానే పరిగణించబడుతుందని అంతర్జాతీయ న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చడానికి ప్రత్యేక 'టెక్-ట్రిబ్యునల్స్' ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### నైతిక సరిహద్దులు

సాంకేతిక విప్లవం అనివార్యం, కానీ అది పూర్తిగా భద్రతను హామీ ఇవ్వదు. ప్రతి కొత్త ఆవిష్కరణతో పాటు కొత్త సవాళ్లు కూడా వస్తాయి. రోబోటిక్స్ మన జీవితాలను సులభతరం చేస్తూనే, జాగ్రత్తగా ఉపయోగించకపోతే ప్రమాదాలకు దారితీసే అవకాశం కూడా ఉంది. అందుకే శాస్త్రీయ ఆధారాలు, కఠిన నియంత్రణలు, మరియు నైతిక ప్రమాణాలు కీలకం. "రోబోతో గుండెపోటు" అనే హెడ్డింగ్ ఒక అతిశయోక్తి కాదు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఒక హెచ్చరిక. టెక్నాలజీపై అంధ విశ్వాసం కాకుండా, బాధ్యతాయుత వినియోగమే భవిష్యత్తును భద్రపరుస్తుంది. చివరికి, యంత్రం కాదు, దాన్ని ఎలా ఉపయోగిస్తున్నామన్నదే మన భద్రతను నిర్ణయిస్తుంది.

**ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

# మారుతున్న కాలం – మరువలేని బంధం

### ఏప్రిల్ 10...అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం

**మానవ సంబంధాల పరిధిలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత సహజమైన, నిస్వార్థమైన మరియు సుదీర్ఘకాలం పాటు కొనసాగే బంధం తోబుట్టువులదే. రక్త సంబంధీకుల మధ్య ఉండే ఈ అనుబంధం కేవలం ఒకే గర్భాన జన్మించడానికో, ఒకే ఇంట్లో పెరగడానికో పరిమితం కాదు; ఇది జీవితాంతం తోడుండే ఒక అదృశ్య శక్తి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే 'అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం' (Siblings Day) ఈ పవిత్ర బంధానికి దక్కిన ఒక గొప్ప గుర్తింపు. కుటుంబ వ్యవస్థలో తోబుట్టువుల ప్రాముఖ్యతను చాటిచెప్పడమే కాకుండా, ఆధునిక యాంత్రిక జీవనంలో మరుగున పడుతున్న అనురాగాలను పునరుద్ధరించుకోవడానికి ఈ రోజు ఒక వేదికగా నిలుస్తోంది.**




ఈ దినోత్సవ ఆవిర్భావం వెనుక ఒక హృదయ విదారకమైన నేపథ్యం ఉంది. అమెరికాకు చెందిన క్లాడియా ఎవార్ట్ అనే మహిళ, తన చిన్నతనంలోనే సోదరి లిసెట్, సోదరుడు అలాన్‌లను ప్రమాదాల్లో కోల్పోయింది. వారి జ్ఞాపకాలను సజీవంగా ఉంచుకోవాలని, తోబుట్టువుల విలువను ప్రపంచానికి చాటాలని ఆమె సంకల్పించింది. ఈ క్రమంలో 1995లో 'సిబ్లింగ్స్ డే ఫౌండేషన్'ను స్థాపించి, తన సోదరి పుట్టినరోజైన ఏప్రిల్ 10ని 'తోబుట్టువుల దినోత్సవం'గా ప్రకటించాలని ఉద్యమించింది. ఇది అమెరికాలోని 49 రాష్ట్రాల గుర్తింపు పొందడమే కాకుండా, క్రమంగా ఐరోపా, ఆసియా ఖండాలకు విస్తరించింది. భారత దేశంలో రాఖీ పౌర్ణమి వంటి సంప్రదాయ పండుగలు ఉన్నప్పటికీ, పాశ్చాత్య దేశాల నుంచి వచ్చిన ఈ దినోత్సవం నేడు ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందింది.

భారతీయ సంస్కృతిలో తోబుట్టువుల అనుబంధం అనేది వేల ఏళ్ల నాటి ఇతిహాసాల నుంచే ప్రతిబింబిస్తోంది. రామాయణంలో రాముడి పట్ల లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల భక్తి, త్యాగం ఆదర్శవంతమైనవి. సోదరుని కోసం రాజ్యాన్ని త్యజించిన భరతుడు, అడవులకు అనుసరించిన లక్ష్మణుడు తోబుట్టువుల బంధానికి పరాకాష్ట. అలాగే మహాభారతంలో పాండవుల ఐక్యతే వారి విజయానికి మూలస్తంభం. కృష్ణుడు-సుభద్ర, యమధర్మ రాజు-యమునల మధ్య ఉండే అనురాగం మన సంస్కృతిలో భాగమైంది. రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్), భాయ్ దూజ్ వంటి పండుగలు సోదర-సోదరీమణుల మధ్య రక్షణను, ప్రేమను పెంపొందిస్తుండగా, ఏప్రిల్ 10న జరుపుకునే ఈ ఆధునిక దినోత్సవం ఆ బంధాన్ని మరింత విశ్వవ్యాప్తం చేస్తోంది.

మనోవిజ్ఞాన శాస్త్రవేత్తల విశ్లేషణ ప్రకారం, తోబుట్టువుల మధ్య ఉండే సంబంధం ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. ఒకే వయసు సమూహంలో పెరగడం వల్ల పిల్లల్లో పంచుకునే గుణం (Sharing), సహకారం (Cooperation), మరియు ఆరోగ్యకరమైన పోటీతత్వం (Empathy) అలవడతాయి. అమెరికాలోని 'పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ' పరిశోధనల ప్రకారం, తోబుట్టువులతో సత్సంబంధాలు ఉన్న వ్యక్తులు సమాజంలో ఇతరులతో సులభంగా కలిసిపోగలరని, వారిలో సామాజిక నైపుణ్యాలు 30 శాతం ఎక్కువగా ఉంటాయని తేలింది. ముఖ్యంగా, కష్టకాలంలో తోబుట్టువుల మద్దతు ఉన్నవారు మానసిక ఒత్తిడిని, కుంగుబాటును (Depression) సమర్థవంతంగా ఎదుర్కోగలరని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 'జర్నల్ ఆఫ్ ఫ్యామిలీ సైకాలజీ' ప్రచురించిన అధ్యయనం ప్రకారం, తోబుట్టువుల మధ్య ఉండే ప్రేమ పూర్వక సంభాషణలు కౌమారదశలో ఉన్న పిల్లల్లో సామాజిక ప్రవర్తనను మెరుగు పరుస్తాయి.

ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబాలు అంతరించి, వెస్టి కుటుంబాలు (Nuclear Families) రాజ్యమేలుతున్నాయి. ఆర్థిక అవసరాల కోసం తోబుట్టువులు వేర్వేరు నగరాలు, దేశాలకు వలస వెళ్తున్నారు. దీనివల్ల భౌతిక దూరం పెరిగి, భావోద్వేగ బంధాలు బలహీన పడే ప్రమాదం ఉంది. ఇలాంటి తరుణంలో సిబ్లింగ్స్ డే వంటి దినోత్సవాలు టెక్నాలజీ సాయంతో బంధాలను పునరుద్ధరించుకోవడానికి దోహదపడుతున్నాయి. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లలో పాత ఫోటోలను పంచుకోవడం, వీడియో కాల్స్ ద్వారా పలకరించుకోవడం వంటివి కేవలం సరదా కోసం చేసే పనులు కావు; అవి అంతర్గతంగా బంధాన్ని బలపరుస్తాయి. ఒక వ్యక్తి వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినప్పుడు, తల్లిదండ్రుల మరణానంతరం మిగిలే ఏకైక రక్తసంబంధం తోబుట్టువులదే. వృద్ధులపై జరిపిన అధ్యయనాల ప్రకారం, తోబుట్టువులతో సఖ్యతగా ఉండేవారు 70 ఏళ్ల వయసులో కూడా తక్కువ ఒంటరితనానికి గురవుతారని, వారి జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని నిరూపితమైంది.




ప్రస్తుత కాలంలో పిల్లల సంఖ్య తగ్గడం వల్ల 'ఏకైక సంతానం' (Only Child) సంస్కృతి పెరుగుతోంది. తోబుట్టువులు లేని పిల్లలు సామాజికంగా ఒంటరితనాన్ని అనుభవించకుండా ఉండాలంటే, దాయాదులతో (Cousins) బంధాన్ని పెంపొందించడం అవసరం. తోబుట్టువుల బంధం అనేది కేవలం ఆటపాటలకే పరిమితం కాకుండా, ఒకరికొకరు ఆర్థికంగా, మానసికంగా వెన్నెముకలా నిలవాలి. ఆస్తి తగాదాలు, ఈగో సమస్యలు ఈ పవిత్ర బంధాన్ని కలుషితం చేయకుండా జాగ్రత్త పడాలి. చిన్ననాటి గొడవలు, చిలిపి చేష్టలు జీవితాంతం గుర్తుంచుకోదగ్గ తీపి జ్ఞాపకాలు. ఆ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఒకరి ఎదుగుదలలో మరొకరు భాగస్వాములు కావడమే ఈ దినోత్సవం యొక్క అసలైన పరమార్థం.

ముగింపుగా, తోబుట్టువుల బంధం అనేది దేవుడు ఇచ్చిన ఒక గొప్ప వరం. అది ప్రతిఫలం ఆశించని ప్రేమకు నిలయం. ఏప్రిల్ 10 కేవలం ఒక క్యాలెండర్ తేదీ కాదు; అది మన మూలాలను, మనతో కలిసి నడిచిన తోడూ-నీడను స్మరించుకునే శుభసమయం. మారుతున్న కాలంతో పాటు ఎన్ని మార్పులు వచ్చినా, తోబుట్టువుల మధ్య ఉండే అనురాగం నిత్య నూతనంగా వర్ధిల్లాలి. రక్త సంబంధాల విలువను కాపాడుకుంటూ, భావి తరాలకు ఆదర్శంగా నిలవడమే మనం ఈ సమాజానికి అందించే గొప్ప సందేశం. కుటుంబం ఒక నందనవనం కావాలంటే, అందులోని తోబుట్టువుల బంధం ఒక వికసించిన సుమమై సుగంధాలను వెదజల్లాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

# నమ్మిన సిద్ధాంతాలతో రాజీ పడని మొరార్జీ దేశాయ్

### ఏప్రిల్ 10...మొరార్జీ దేశాయ్ వర్ధంతి

తాను నమ్మిన సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడని విలక్షణ వ్యక్తిత్వం దివంగత ప్రధాని మొరార్జీ దేశాయ్ కే సొంతం. మొరార్జీ దేశాయ్ దృష్టిలో నిజాయితీ అనేది ఒక విశ్వాసం తప్ప అవసరం కాదు. ఎట్టి పరిస్థితుల్లో అయినా ఆయన తాను నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి ఉండేవారు. క్లిష్టమైన సందర్భాల్లో కూడా ఆయన రాజీపడిన దాఖలాలు లేవు. 'జీవితంలో ప్రతి ఒక్కరూ నిజాయితీకి కట్టుబడి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలన్న ధర్మ సూత్రాన్ని' మొరార్జీ దేశాయ్ ఆచరించి చూపించారు. దృఢమైన గంధేయవాదిగా దేశాయ్, ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ సోషలిస్టు విధానాలకు వ్యతిరేకంగా సామాజిక సంప్రదాయ వాదిగా, అనుకూల - వ్యాపార, ఉచిత సంస్థ సంస్కరణలకు అనుకూలంగా ఉన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో ఎదిగిన దేశాయ్, అవినీతి వ్యతిరేక అంశాలతో తీవ్ర జాతీయ వాదిగా, ప్రధానమంత్రి నెహ్రూ, అయన మిత్రపక్షాలను విభేదించారు.

1927-28 గోద్రాలో జరిగిన అల్లర్ల సమయంలో హిందువులపై మెతక వైఖరి అవలంభించాననే అపరాధ భావంతో మే1930న అతను గోద్రా డిప్యూటీ కలెక్టరు ఉద్యోగానికి రాజీనామా చేసారు.

వివాదం లేకుండా ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలు గడిపిన గొప్ప నాయకుడు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన తరువాత, ఆయన ఎప్పుడూ క్రియాశీలక రాజకీయాల వైపు తిరిగి చూడలేదు. మొరార్జీ దేశాయ్ బొంబాయి రాజ్యంలో (ప్రస్తుతం గుజరాత్) బ్లస్టర్ జిల్లాకు చెందిన భడేలీ గ్రామంలో 1896 ఫిబ్రవరి 29 న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ముంబైలోని విల్సన్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత ఆయన గుజరాత్ లో సివిల్ సర్వీసులో చేరారు.

మహాత్మాగాంధీ అధ్వర్యంలో జరిగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో చేరారు. భారత దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన శాసనోల్లంఘున ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో అనేక సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు. తన తెలివైన నాయకత్వ నైపుణ్యాల వల్ల స్వాతంత్ర్య సమర యోధులందరికీ అభిమాని అయ్యారు. గుజరాత్ ప్రాంతంలో భారత జాతీయ కాంగ్రెస్‌కు ముఖ్యమైన నాయకుడయ్యారు .1934, 1937 లలో ప్రాంతీయ ఎన్నికలు జరిగినపుడు, ఆయన బొంబాయి ప్రెసిడెన్సీలో వరుసగా రెవెన్యూ మంత్రి, హోంమంత్రి బాధ్యతలను చేపట్టారు.1952లో బొంబాయి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నుకో బడ్డారు. బొంబాయి రాష్ట్రం ద్వి భాషా రాష్ట్రంగా ఉండేది. బొంబాయి రాష్ట్రంలో గుజరాత్, మరాఠీ భాషలు మాట్లాడే ప్రజలు ఉండేవారు. పార్లమెంటులో ఎనిమిది వార్షిక మరియు రెండు మధ్యంతర బడ్జెట్లను ప్రదర్శిస్తూ మొరార్జీ దేశాయ్ ఒక ప్రత్యేకమైన రికార్డును కలిగి ఉన్నారు. 1964 మరియు 1968 లో ఫిబ్రవరి 29 న రెండు కేంద్ర బడ్జెట్లను సమర్పించిన ఆర్థిక మంత్రిగా ఆయనకు ప్రత్యేకమైన ప్రత్యేకత ఉంది, ఇది అయన పుట్టినరోజు కావడం గమనార్హం.

దేశాయ్ ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఉప ప్రధాన మంత్రిగా సేవల నందించారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రభుత్వంలో అనేక కీలక పదవులను చేపట్టారు. బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత హోం మంత్రి, ఆర్థిక మంత్రి, ప్రతిపక్ష నేత పదవులతొ పాటు భారతదేశ 2వ ఉపప్రధాని పదవిని కూడా చేపట్టారు.

1977 మార్చి 24వ తేది మొరార్జీ దేశాయి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1979 జూలై 26 వరకు భారత దేశానికి 4వ ప్రధానిగా తన సేవల నందించారు. భారత రాజకీయ చరిత్రలో 81 సంవత్సరాల వయసులో ప్రధాని పదవిలో ఉన్న నేత. అలాగే కాంగ్రెసేతర ప్రధానిగా పదవి చేపట్టి, 1979 లో ప్రధాని పదవి నుంచి తప్పుకున్నారు. రెండున్నర సంవత్సరాలు (మార్చి 1977 నుండి జూలై 1979 వరకు) మాత్రమే ప్రధానిగా ఉన్నారు. దేశంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచిన నేతగా చరిత్రలో మిగిలి పోయారు. అత్యధిక పౌర పురస్కారాలను అందుకున్న ఏకైక భారతీయుడిగా ఆయన గుర్తింపు పొందారు. పాకిస్తాన్ సంబంధిత అత్యున్నత పౌర పురస్కారం... నిషానే - ఎ - పాకిస్తాన్ - 1986 లో గెలుచుకున్న ఏకైక భారతీయుడు. 1991లో భారత రత్న పురస్కారం పొందారు. అలా భారత దేశం, పాకిస్తాన్ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలైన భారత రత్న, నిషానే పాకిస్తాన్ లను పొందిన ఏకైక భారతీయుడు మొరార్జీ.

మొరార్జీ దేశాయ్ జనతాపార్టీకి 1980 సార్వత్రిక ఎన్నికలలో సీనియర్ రాజకీయ నాయకుడిగా ప్రచారం చేశారు, కాని ఎన్నికలో పోటీ చేయలేదు. అయన "యూరిన్ థెరపీ"ని అభ్యసించే వారు. 1978లో "మూత్ర చికిత్స" దీర్ఘకాలిక అభ్యాసకుడైన దేశాయ్ డేంరాథర్ తో "60 మినిట్స్" కార్యక్రమంలో మాట్లాడుతూ మూత్రం త్రాగడం వలన కలిగే ప్రయోజనాలను



వివరించారు. వైద్య చికిత్స పొందలేని లక్షల మంది భారతీయులకు మూత్ర చికిత్స అనేది పరిపూర్ణ వైద్య పరిష్కారం అని దేశాయ్ వివరించారు. స్వ మూత్రం తాగడం ద్వారా తన దీర్ఘాయువుని కాగలిగానని చెప్పారు. దీనిని "జీవజలము" అని పిలిచారు.

దేశాయ్ 1896 లో జన్మించారు. పదవీ విరమణ తరువాత అయన ముంబైలో నివసించి సంతోషంగా గడిపి, 1995 లో 99 సంవత్సరాల వయసులో మరణించారు. దేశాయ్ తన 100 వ పుట్టిన రోజుకు కొద్ది నెలల వ్యవధిలో 1995 ఏప్రిల్ 10 న కన్ను మూశారు. అత్యధిక కాలం జీవించిన దివంగత భారత ప్రధానిగా పేరు గడించారు.

# సరుకుల్లేవు.. చదువు లేదు..

అధ్వానంగా ఆవాస విద్యాలయాల నిర్వహణ

## పాత కొత్తగూడెంలోని విద్యాలయాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

లోపాలపై ఆగ్రహం.. ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీకి ఆదేశం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల09(నినాదం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాతకొత్తగూడెంలో ఉన్న సమగ్ర శిక్ష పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం, పట్టణ బాలుర ఆవాస విద్యాలయాలను గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరీక్షించిన కలెక్టర్, విద్యార్థుల ప్రదర్శన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సరిగా చదవలేకపోవడానికి గల కారణాలపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన కలెక్టర్, బోధనలో లోపాలు ఎందుకు ఉన్నాయో వివరణ కోరారు. పట్టణ స్థాయి పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల సామర్థ్యం తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సరుకులు తగినంతగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సరఫరాలో లోపాలు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత లోపాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కాంట్రాక్టు పద్ధతిలోనే విధులు నిర్వహిస్తున్నట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడకుండా బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ పాఠశాలలో వీధి బాలలు, రక్షించబడిన బాలలు, డ్రాప్ అవుట్ బాలలు చదువుతున్నందున వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ అన్నారు. అయితే పర్యవేక్షణలో లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ రాంబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలన..**

కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రాంగణంలో జరుగుతున్న లెవెలింగ్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ద్వారా భవనాల రూపకల్పన, విభాగాల వారీగా ఏర్పాటు చేయనున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందించనున్న తరగతి గదులు, లైబ్రరీలు, బ్లాక్ రహదారులు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్ర సామగ్రి ఏర్పాటు చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





వినియోగదారులకు నిరంతరం

# నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

ప్రజా బాటలో విద్యుత్ అధికారులను ఆదేశించిన
విద్యుత్ శాఖ జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం




**కోరుట్ల, ఏప్రిల్ 9(నినాదం):** వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను జగిత్యాల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం ఆదేశించారు. విద్యుత్ శాఖ జగిత్యాల సూపరింటెం డింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో విద్యుత్ ప్రజాబాట నిర్వహించారు.వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ నియంత్రికలకు అమర్చిన స్మార్ట్ మీటర్ల తనిఖీ చేసి పని తీరు పర్యవేక్షించారు. ఈ స్మార్ట్ మీటర్లు నిరంతర విద్యుత్ సరఫరా కు దోహద పడతాయాని తెలిపారు. కోరుట్ల పట్టణంలో 160 కేవీఏ, ఆపై సామర్థ్యం గల నియంత్రి కలకు ముందుగా అమర్చుతు న్నట్లుగా తెలిపారు. త్వరలో పనిని పూర్తి చేయించి విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేశీదుకు కృషి చేస్తామని అన్నారు. విద్యుత్ సిబ్బంది కి విద్యుత్ లైన్లో పనిచేసేప్పుడు తగిన జాగ్రత్తలు, అవసరమైన రక్షణ పరికలను తీసుకొని విద్యుత్ ఆక్సిడెంట్లను నివారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఇ మధుసూదన్ , జగిత్యాల డిఇ టెక్నికల్ గంగారాం, కోరుట్ల ఏడిఇ భూమేశ్వర్, కోరుట్ల ఏ ఇ శ్యామ్ , ఏ ఇ టెక్నికల్ జగిత్యాల, కోరుట్ల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మసాలా దినుసుల రారాజు జాపత్రి ..!

సాగుతో సిరుల వర్షమే..! ఆసక్తికర విశేషాలు



మసాలా దినుసుల ప్రపంచంలో జాపత్రికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. దీని సువాసన, ఘాటు వంటకాలకు అద్భుతమైన రుచిని ఇస్తాయి. ఈ విలువైన సుగంధ ద్రవ్యాన్ని అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశంగా ఇండోనేషియా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.

జాపత్రి సాగుకు అవసరమైన వేడి, తేమతో కూడిన వాతావరణం ఇండోనేషియాలో పుష్కలంగా ఉంది. ఇక్కడి అగ్నిపర్వత నేలలు జాజికాయ చెట్లు పెరగడానికి ఎంతో అనుకూలం. ప్రపంచ వ్యాప్తంగా సరఫరా అవుతున్న జాపత్రిలో సింహభాగం ఇక్కడి నుండే ఎగుమతి అవుతుంది. చరిత్రలో కూడా ఈ ప్రాంతాన్ని స్పైస్ ఐలాండ్స్ అని పిలిచేవారు.



**జాపత్రి అంటే ఏమిటి?**

చాలామందికి జాపత్రి, జాజికాయ మధ్య ఉన్న సంబంధం తెలియదు. జాజికాయ విత్తనం పైన ఉండే ఎర్రటి రక్షణ కవచమే జాపత్రి. పండు పక్వానికి వచ్చాక ఈ పొరను జాగ్రత్తగా తీసి ఎండబెడతారు. ఎండిన తర్వాత అది నారింజ లేదా పసుపు రంగులోకి మారుతుంది. ఇది జాజికాయ కంటే కొంచెం ఘాటుగా, మరింత సుగంధభరితంగా ఉంటుంది.

**మొత్తం సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి,** వినియోగంలో భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది. భారత్‌లో ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో జాపత్రి సాగు అధికంగా జరుగుతుంది. అయినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్లో ఎగుమతుల పరంగా ఇండోనేషియా తర్వాత వియత్నాం, శ్రీలంక దేశాలు గట్టి పోటీనిస్తున్నాయి.

జాపత్రిని కేవలం బిర్యానీ లేదా గరం మసాలాలోనే కాకుండా, ఆయుర్వేద మందులలో కూడా ఉపయోగిస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, చర్మ సౌందర్యానికి ఎంతో మేలు చేస్తుంది.

# గిరిజనుల హెల్త్ సీక్రెట్.. చీమ గుడ్ల కూర..



చీమ గుడ్ల కూర ఏంటా అని సందేహిస్తున్నారా? ఎందుకంటే ఇవి వాటి నుంచే తయారు చేస్తారు కాబట్టి. ఉత్తరాంధ్రలోని పార్వతీపురం శ్రీకాకుళం జిల్లాల్లో ఉండే గిరిజన సాంప్రదాయ వంటకం.

వీరి ఆహార అలవాట్లకు మన తినే ఆహారాలకు చాలా తేడా ఉంది. పూర్తిగా భిన్నం కూడా.

అడవిలో ఉండే ఎర్ర చీమలను ఇష్టంగా తింటారు. ఇంకా వీటితో అయితే రక రకాల వంటకాలు చేస్తారు. పులుసు, ఇగురు, కూర ఇలా ఎన్నో రెసిపీలు చేస్తారు. ఈ నెల నుంచి మొదలయ్యి నాలుగు నెలల పాటు ఆహార వేటలో వీటిని తింటారు.

చెట్లపై ఉండే పుల్లేరు చీమల గూళ్లను తీసుకుని వాటి నుంచి గుడ్లను వేరు చేసి తింటారు. దీనిని తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. దీనిని అడవిలో ఉండే కొండవెదురు నుంచి తీస్తారు.

ఈ గుడ్లను వేరు చేసి క్యాబేజీని కట్ చేసినట్టుగా చేసుకుని దానిలో కొద్దిగా పెసరపప్పు, నువ్వుపొడి వేసి వండుతారు. ఇంకా ఆరి తేగ దుంపలు, మురగడి దుంపలు ఆగస్టు వరకు లభిస్తాయి.

కొందరు వీటిని కాల్చి, ఉడకబెట్టి బాగా తింటారు. ఇంకా కూరలు కూడా వండుకుని తింటారు. ఈ చీమ గుడ్లలో ప్రోటీన్, కాల్షియం శరీరానికి బలాన్ని ఇస్తాయి. అలాగే, ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి.

# 5 రోజుల వరుస లాభాలకు బ్రేక్..

## సెన్సెక్స్ 931 పాయింట్లు డౌన్



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ఐదు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారినట్లు పైకి కనిపించినా.. నివురు గప్పిన నిప్పులా ఎప్పుడు రాజుకుంటాయోనన్న భయాలు కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం కుదరడంతో యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయినట్లు కనిపించినా.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ఈ దాడులకు ప్రతిగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో మళ్లీ అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం స్టాక్ మార్కెట్‌లపై ప్రతికూల ప్రభావం పడింది. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, ఎఫ్ఐఐల విక్రయాలూ తోడయ్యాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో వెయ్యికి పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 23,800 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,319.33 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,562.90) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కనిపించింది. ఇంట్రాడేలో 76,347.90 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 931.25 పాయింట్ల నష్టంతో 76,631.65 వద్ద ముగిసింది. నిఫ్టీ 222.25 పాయింట్లు నష్టపోయి 23,775.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.62గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, ఎల్అండ్‌టీ, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో మళ్లీ ముడిచమురు ధరలు భగ్గుమన్నాయి. కాల్పుల విరమణ ప్రకటనతో 95 డాలర్ల దిగువకు చేరిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర.. మళ్లీ 98.42 డాలర్లకు చేరింది. బంగారం ఔన్స్ 4728 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

నినాదం మార్కెట్

## స్మార్ట్‌టీవీల్లో ఇకపై 90 సెకన్ల యూట్యూబ్ యాడ్స్



ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ స్మార్ట్‌టీవీల్లో సుదీర్ఘ అన్‌స్కిప్పబుల్ యాడ్స్‌ను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ఏకంగా 90 సెకన్ల వరకు స్కిప్ చేయలేని యాడ్స్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నట్లు తెలిసింది. ఆదాయాన్ని మరింత పెంచుకునేందుకు ఈతరహా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, దీనిపై యూట్యూబ్ నుంచి అధికార ప్రకటన రావాల్సిఉంది.

ఇప్పటివరకు స్మార్ట్‌టీవీల్లో 30 సెకన్ల అన్‌స్కిప్పబుల్ యాడ్స్ మాత్రమే వస్తున్నాయి. దాని స్థానంలో 90 సెకన్ల పాటు ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 20 నిమిషాల నుంచి 40 నిమిషాల నిడివి కలిగిన వీడియోలకు ఈ తరహా యాడ్స్‌ను పుష్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొందరు యూజర్లకు 90 సెకన్ల యాడ్స్ కనిపిస్తున్నాయి. సంబంధిత ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకొని అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఓ వైపు సంప్రదాయ ప్రకటనదారులను ఆకర్షించడం.. మరోవైపు యాడ్స్ వద్దనుకునే యూజర్లను ప్రీమియం వైపు మళ్లించడమే లక్ష్యంగా ఈ మార్పు చేస్తున్నట్లు టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీన్ని కేవలం స్మార్ట్‌టీవీలకే పరిమితం చేస్తారా? లేదంటే మొబైల్‌కూ వర్తింపజేస్తారా? చూడాలి మరి.

# సూపర్.. బంపర్.. అంటూ లాగించేస్తారు..

## కానీ, ఇది తెలిస్తే కళ్లు తేలేయాల్సిందే..

ఉప్పు.. కేవలం ఉప్పగా ఉండే ఆహార పదార్థాలలో మాత్రమే ఉంటుందని చెప్పలేము. మనం ప్రతిరోజూ ఆరోగ్యకరంగా కనిపించే కొన్ని ఆహార పదార్థాలను తింటాము.. కానీ వాటిలో అధిక మొత్తంలో ఉప్పు కూడా ఉంటుంది..

ఇది మన ఆరోగ్యానికి హానికరం కావచ్చు. వైద్య పరిభాషలో దీనిని 'దాగి ఉన్న సోడియం' అని అంటారు. ఇది, ముఖ్యంగా ఇప్పటికే అధిక రక్తపోటు లేదా గుండె జబ్బులు ఉన్నవారిలో, రక్తపోటు, గుండె జబ్బుల ప్రమాదాన్ని క్రమంగా పెంచుతుంది.

దాగి ఉన్న సోడియం ఉండే ఆహారాల విషయానికి వస్తే, వాటిలో బ్రెడ్ ఒకటి. బ్రెడ్‌లో ఉప్పు ఉండదని ప్రజలు నమ్ముతారు. అందుకే అధిక రక్తపోటు ఉన్న చాలా మంది బ్రెడ్ తింటారు. కొన్ని కుటుంబాలలో, బ్రెడ్ ప్రధాన అల్పాహారంగా ఉంటుంది. కానీ బ్రెడ్ సోడియంకు ఒక ముఖ్యమైన మూలం అని మీకు తెలుసా?.. అవును.. ఒక్క ముక్కలో 150 నుండి 230 మిల్లీగ్రాముల సోడియం ఉండవచ్చు. దీనిని అధిక పరిమాణంలో తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం అధికమవుతుంది. అంతేకాకుండా.. సాల్టెడ్ బిస్కెట్స్, ఆలూ చిప్స్ వంటి వాటిల్లో కూడా ఉప్పు అధికంగా ఉంటుంది. వీటితో కూడా ప్రమాదమే అంటున్నారు వైద్య నిపుణులు..



**అల్పాహార తృణధాన్యాలలో కూడా ఉప్పు**

ఢిల్లీలోని +ుదీ హాస్పిటల్‌లో మాజీ డైటీషియన్ అయిన డాక్టర్ అనామిక గౌర్.. బ్రేక్‌ఫాస్ట్ సెరియల్స్‌లో కూడా ఉప్పు ఉంటుందని వివరిస్తున్నారు. దానిని ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. అదేవిధంగా, ఆరోగ్యానికి హాని కలిగించే ఇతర ఆహార పదార్థాలు కూడా చాలా ఉన్నాయి. అందువల్ల, ఈ ఆహార పదార్థాల ప్యాకేజింగ్‌పై ఉన్న సోడియం పరిమాణాన్ని తనిఖీ చేసి, దానికి అనుగుణంగా వాటిని తీసుకోవడం ముఖ్యం.

**రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదు..**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉప్పు వినియోగానికి మార్గదర్శకాలను ఏర్పాటు చేసిందని డాక్టర్ అనామిక వివరిస్తున్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం, ఒక వ్యక్తి రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పును తీసుకోకూడదు. అయినప్పటికీ, ప్రజలు తరచుగా తెలియకుండానే దీనికంటే ఎక్కువ తీసుకుంటారు. ఉదాహరణకు, వారు గ్రహించకుండానే బ్రెడ్ లేదా తృణధాన్యాలలో ఉప్పు కలుపుకోవచ్చు. అయితే, ఈ ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వారి ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది.

**అధిక ఉప్పు ఎలా హాని చేస్తుంది**

అధిక ఉప్పు శరీరంలో సోడియం స్థాయిలను పెంచి, అధిక రక్తపోటు ప్రమాదాన్ని అధికం చేస్తుంది. ఇప్పటికే అధిక రక్తపోటు ఉన్నవారు ఉప్పు వాడకాన్ని తగ్గించుకోవాలని సలహా ఇస్తారు.

# ఖమ్మం బంజారాభవన్‌లో ప్రపంచం బంజారా దినోత్సవం




**ఖమ్మం, 9 ఏప్రిల్(నినాదం ):** ఖమ్మం బంజారా భవనం లో ఘనంగా ప్రపంచం బంజారా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్బంగా ఎల్. జేఏసీ రాష్ట్ర సమన్వయ కర్త భూక్యా శోభన్ నాయక్ ప్రసంగిస్తూ ఈ దినోత్సవం బంజారా సమాజం యొక్క గొప్ప సంస్కృతి , చరిత్ర , సంప్రదాయాలు సమాజానికి వారు చేసిన సేవలను గౌరవించడానికి మరియు బంజారా ప్రజల ప్రత్యేకమైన భాష , రంగు రంగుల సాంప్రదాయ దుస్తులు , జానపద కళలు సాంస్కృతిక వరసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఒక గొప్ప వేదిక అని అన్నారు . అంతే కాక బంజారా సమాజానికి తమ గుర్తింపు భాష మరియు వరసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రేరణని ఇస్తుందని తెలిపారు . ప్రపంచం వ్యాప్తంగా ఉన్న బంజారా ప్రజల మధ్య ఐక్యత ను బలోపేతం చేస్తుందని మరియు 16కోట్ల గోర్ బంజారా ప్రజలు మాట్లాడే గోర్ భోళి లిపిని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు . ప్రపంచ బంజారా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు . అనేక మంది గోర్ బంజారా నాయకులు మాట్లాడుతూ కేవలం 40 , 50 లక్షల మంది మాత్రమే మాట్లాడే డోగ్రీ – బోడో వంటి భాషలు భారత రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్ లో గుర్తింపు పొందడం విశేషం . కానీ 16కోట్ల గోర్ బంజారా ప్రజలు మాట్లాడే గోర్ భోళి భాషను మాత్రం మినహాయించడం అన్యాయం అని అన్నారు . ఈ కార్యక్రమం లో తేజవత్ వెంకట్రాం , భూక్యా మంగ్యా నాయక్ , బి. రాంబాబు నాయక్ , హెచ్ బి నాయక్ , ధరవత్ రాములు నాయక్ , భూక్యా లచ్చునాయక్ , బి కిషన్ నాయక్ , డాక్టర్ ఎన్ మంగీలాల్ జాదవ్ , వీరు నాయక్ , బి హనుమంతు , బి కేశ్య నాయక్ , అంగోత్ లక్ష్మణ్ నాయక్ , జె వీరన్న , డి పర్మా నాయక్ , ఆర్ కమలాకర్ , మూడ్ బాల్సింగ్ , డి సాయి నాయక్, బానోత్ మల్సూర్ నాయక్, బి రవి , బి నరేష్, బి హర్ష కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు బిగ్ రిలీఫ్..

# తగ్గనున్న మొబైల్ రీఛార్జ్ ధరలు..!



టెలికాం రీఛార్జ్ ధరల పెంపుతో బెంబేలెత్తుతున్న సామాన్య వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది.

టెలికాం కంపెనీల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, కేవలం కాల్స్, ఎస్ఎంఎస్ మాత్రమే కోరుకునే వారి కోసం ప్రత్యేక ప్లాన్‌లను ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ప్రస్తుతం అన్ని టెలికం కంపెనీలు ఇస్తున్న ప్లాన్‌లు ఎక్కువగా డేటా ఆధారితంగా ఉంటున్నాయి. దీనివల్ల ఇంటర్నెట్ వాడని వారు కూడా అదనపు డబ్బులు చెల్లించి విత్ డేటా ప్యాక్ ఉన్న రిచార్జ్ ప్లాన్‌లను తీసుకోవాల్సి వస్తుంది. కానీ ప్రస్తుతం ౧=ూ× తీసుకున్న ఈ నిర్ణయంతో, డేటా లేకుండా కేవలం కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇచ్చే తక్కువ ధర ప్లాన్‌లు అందుబాటులోకి రానున్నాయి.

టెలికాం కంపెనీలు కచ్చితంగా వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ సేవలకు మాత్రమే సంబంధించిన స్పెసిఫిక్ టారిఫ్ వోచర్‌లను ప్రవేశపెట్టాలని TRAI స్పష్టం చేసింది. వీటి ధరలు డేటాతో కూడిన ప్లాన్‌ల కంటే చాలా తక్కువగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే గతంలో ఇచ్చిన ఆదేశాలతో కొన్ని కంపెనీలు ఇలాంటి రీఛార్జ్ ప్లాన్‌లు తెచ్చినప్పటికీ వాటి ధరల్లో పెద్దగా మార్పులు ఏమి చేయలేదు. అంటే డేటా సౌకర్యాన్ని తొలగించినప్పటికీ కూడా సామాన్యులకు పెద్దగా లాభం చేకూరలేదు. దీని వల్ల కేవలం కపెనీలు మాత్రమే లాభపడ్డాయి.

ఇది గమనించిన TRAI, టెలికాం వినియోగదారుల రక్షణ 13వ సవరణ నిబంధనలు, 2026 పేరిట కొత్త ముసాయిదాను రూపొందించింది. ఈ నిబంధన ప్రకారం, ప్రతి టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కనీసం ఒక కాల్, ఎస్ఎంఎస్ ప్లాన్‌ను అందించడం తప్పనిసరి చేసింది. అలాగే ఈ తక్కువ ధర ప్లాన్‌లు కేవలం లాంగ్ వాలిడిటీతో మాత్రమే కాకుండా, తక్కువ రోజుల వాలిడిటీతో కూడా అందుబాటులో ఉండాలని ట్రాయ్ ఆదేశించింది.

**ట్రాయ్ కొత్త రూల్స్ వల్ల కలిగే ప్రయోజనాలు**

ట్రాయ్ తెచ్చిన ఈ కొత్త నిబంధనలతో సామాన్యులకు బిగ్ రిలీఫ్ దొరకనుంది. ఇది ఇంటర్నెట్ అవసరం లేని వృద్ధులకు, గ్రామీణ ప్రాంత వినియోగదారులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. అంతేకాదు వినియోగదారులు తమకు నచ్చిన సేవలను మాత్రమే ఎంచుకునే అవకాశం లభిస్తుంది. అలాగే ఈ సవరణ టెలికాం మార్కెట్‌లో పారదర్శకతను పెంచి, ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తుంది. ఇది వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కంపెనీలు కొత్త రకాల ప్లాన్‌లతో ముందుకు రావాల్సిన పరిస్థితిని తీసుకొస్తుంది.

# 137 అక్రమ నిర్మాణాల తొలగింపు




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 9 (నినాదం):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నర్సింగి సర్కిల్-45 లో ఫుట్‌పాత్‌లు, రహదారుల ఆక్రమణలపై నర్సింగి మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. నర్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది గురువారం ఫుట్ పాత్ యజమానులు గొడవకు దిగే అవకాశాలు ఉంటాయని నార్సింగి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జెసిబిల సహాయం తో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. నార్సింగి సర్కిల్ ఏసిపి మనోహర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారులపై పాదచారులకు ఆటంకం కలిగిస్తున్న 137 ఆక్రమణలు,ఆర్.కె గ్రాండ్ హోటల్ నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వైఎస్ఆర్ విగ్రహం ,రాయల్ ఫంక్షన్ హాల్, నర్సింగి సర్కిల్ వరకు తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ "పాదచారుల సౌకర్యార్థం, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని అన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేసినా నిర్మాణ సామాగ్రిని ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో.. బేటి పడావో కింద కుట్టు యంత్రాల పంపిణీ, శిక్షణ ప్రారంభం



**సంగారెడ్డి బ్యూరో , ఏప్రిల్ 9 (నినాదం) :** జిల్లాలో మహిళల ఆర్థిక స్వావలంబనకు మరొక ముందడుగు పడింది. బేటి బచావో-బేటి పడావో పథకం కింద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుట్టు యంత్రాల పంపిణీతో పాటు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో పథకం కింద గురువారంసంగారెడ్డి స్థానిక బాలసదనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బేటి బచావో-బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణలతో మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ మాట్లాడుతూ మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిణి లలితా కుమారి మహిళా శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలపై వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డిసిపిఓ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




# అర్రైవ్ అలైవ్ కార్యక్రమాలతో రోడ్ సేఫ్టీపై విస్తృత అవగాహన

13 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు అదనపు కలెక్టర్ పాండు



**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్9 (నినాదం):** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక -99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 18 వరకు నిర్వహించే లిఅర్రైవ్, అలైవ్‌లి రోడ్ సేఫ్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులతో కలిసి రోడ్ సేఫ్టీ వీక్‌పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రహదారి ప్రమాదాల్లో ప్రాణనష్టం జరగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రహదారి ప్రమాదాల నివారణకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుంచి 18 వరకు రోడ్ సేఫ్టీపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోజువారీగా చేపట్టే కార్యక్రమాల వివరాలను కూడా వెల్లడించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పాండు, అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ... ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 13న గ్రామస్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు చేయాలని, 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ, రవాణా శాఖలతో పాటు సంబం ఓధిత శాఖల సమన్వయంతో రహదారి భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. లిఅర్రైవ్, అలైవ్‌లి కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం వంటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పిల్లల ద్వారా పెద్దల్లో అవగాహన పెంపొందిస్తే సమాజంలో మంచి మార్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ, రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సర్కిళ్లకు చెందిన జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నూతన అభివృద్ధి పనులు, నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్షలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంజూరైన 32 కోట్ల విలువగల పనులను పూర్తి చేయాలని, నూతనంగా 72 కోట్ల నిధుల వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలకు త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రజా అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా వివిధ డివిజన్ల పరిధిలోని బస్తీలు, కాలనీలలో నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో నూతన సిసి రోడ్లతో పాటు రోడ్డు ప్యాచ్ వర్క్ నిర్మాణ పనులు, భూగర్భ డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు పనులను చేపట్టి ప్రజలకు మెరుగైన మౌళిక వసతులను కల్పించాలి. పెరుగుతున్న పట్టణీకరణ, జనాభాకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా అవసరమైన చోట భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులను చేపట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శ్రీకాంతి, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈఈలు పాపమ్మ, సంధ్య, డి. విరాట్ రాజ్, వసంత, బాల మురళీ, ఏఈలు అనురాగ్, కళ్యాణ్, గోపాల క్రిష్ణ, ప్రవీణ్ కుమార్, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఉచిత వైద్య శిబిరం



**వికారాబాద్, ఏప్రిల్ 9(నినాదం) :** వికారాబాద్ పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికుల శ్రేయస్సు కోరి వికారాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని పట్టణ పరిశుభ్రత మీ బాధ్యత అయితే మీ ఆరోగ్యం మా బాధ్యతని స్పష్టం చేశారు. వైద్యులు కార్మికులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలకు మంచినీరు అందించండి

జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఏప్రిల్9(నినాదం) :** పటాన్చెరు నియోజకవర్గంలోని జలమండలి పరిధిలోగల నూతన కాలనీలకు సైతం రక్షిత మంచినీరు అందించేందుకు నిధులు కేటాయించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డి ని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామం, రాజరాజేశ్వరి కాలనీ ఫేజ్ 2, సృజన లక్ష్మీ కాలనీ ఫేజ్ 4, టైలర్స్ కాలనీ, లింగమయ్య కాలనీ, కె ఎస్ ఆర్ కాలనీలలో మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి రోజు ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు పైన పేర్కొన్న కాలనీలలో నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని రెండు కోట్ల నిధులు మంజూరు చేస్తే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి.. అతి త్వరలో నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ పేర్కొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రగతి నగర్‌లో ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు.

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్





**జవహర్‌నగర్, ఏప్రిల్9 (నినాదం):** మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, జవహర్ నగర్ డివిజన్ ప్రగతి నగర్ లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ప్రభుత్వ ఆర్థిక సాయంతో సుమారు రూ. 5 లక్షల వ్యయంతో లబ్ధిదారులు నిర్మించుకున్న ఈ నూతన గృహాలను ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వేడుకలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హౌసింగ్ ఏఈ శ్రీహరి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని గౌరవప్రదమైన జీవనం సాగించాలని వారు సూచించారు. సొంతింటి కల సాకారమవ్వడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, తమకు సహకరించిన అధికారులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం అతిథులను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లా శ్రీని వాస్, నాయకం భాస్కర్,అజయ్ కుమార్, సాయి కృష్ణ,సోమేశ్ చారి, ఓచం ద్రమౌళి ఇతర కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**వికారాబాద్, ఏప్రిల్ (నినాదం):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సం ఘటన బుధ వారం రాత్రి జిల్లా పరిధి లోని నవాబుపేట మండలం నాగి రెడ్డిపల్లి సమీపంలో జరిగింది. ఎస్ ఐ గిరి కథనం ప్రకారం బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మృతుడు కోళ్ల నాగేష్ తండ్రి పుల్లయ్య వయస్సు 51 సంవత్సరాలు నివాసం మంతటి గ్రామం మండలం నాగర్ కర్నూల్ జిల్లాకు నవాబుపేట మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో డ్రిప్ పైప్ లైన్ ఫిట్టింగ్ పని పూర్తి చేసుకుని తిరిగి వికారాబాద్ వెళుతుండగా మార్గమధ్యలో నాగిరెడ్డిపల్లి గ్రామ గేటు వద్ద మోత్కుపల్లి గ్రామానికి చెందిన మదిరె నరసింహారెడ్డి తన ద్విచక్ర వాహనాన్ని అజాగ్రత్తగా అతివేగంగా నడిపి మృతుడు కోళ్ల నాగేష్ యొక్క ద్విచక్ర వాహనానికి ఢీ కొనడంతో కోళ్ల నాగేష్ కు తీవ్ర గాయాలైయ్యాయి. ఈ సమాచారం అందుకున్న నవాబు పేట పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. మృతుని యొక్క కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. అక్కడ మృతుడు చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ ఘటన పై మృతుని కుమారుడు కోళ్ల చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎం సహాయనిధి ఎల్ఓసి పత్రాలు లబ్ధిదారులకు అందజేసిన బిఆర్ఎస్ నేతలు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద చొరవతో అనారోగ్యంతో బాధపడుతూ బిల్లులు చెల్లించే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ ఓ సి పత్రాలను గాజులరామారం, జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇతర నేతలు కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలు కార్పొరేట్ వైద్యం పొందుటకు కావలసిన ఆర్థిక సాయం ను ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా పొందాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిదని అర్హులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ లబ్ధిదారులకు మంజూరు చేయించిన ఎల్ ఓ సి పత్రాలలో జగద్గిరిగుట్టకు చెందిన ఎం స్వర్ణకుమారి షిరిడి హిల్స్ 2.25 లక్షలు. గాజులరామారం డివిజన్ దేవేంద్ర నగర్ కు చెందిన నా రోజు పురుషోత్తం చారి కి 1. 50 లక్షలు మంజూరైన సీఎం సహాయనిధి ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు కస్తూరి బాల్ రాజ్, చెట్ల వెంకటేష్, ఎండి. ఆజమ్, చందు సుంకరి, దాసు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేరస్తుడికి మూడేళ్ళ జైలు శిక్ష


వెయ్యి రూపాయల జరిమానా

తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి శ్రీరామ్

**కొడంగల్, ఏప్రిల్9(నినాదం) :** దుద్యాల మండలం లోని వాల్యానాయక్ తాండకు చెందిన వినోద్ కుమార్(20) కి మూడేళ్ళు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు కొడంగల్ న్యాయస్థానం ప్రథమ శ్రేణి న్యాయ మూర్తి గురువారం తీర్పు వెల్లడించారు. 2021 సంవత్సరం లో ముడావత్ చంద్రమ్మ పొలంలో ఉన్న కూరగాయల తోటలో ఉన్న మొక్కలను మేకలు మేసినాయని అడిగినందుకు, ముడావత్ చంద్రమ్మ ను నేరస్తుడు వినోద్ కుమార్ కర్రతో కొట్టి బలమైన గాయాలు చేసినందుకు గాను, ముడావత్ చంద్రమ్మ 2021లో బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చంద్రమ్మ ఫిర్యాదు మేరకు, అప్పటి బొంరాస్ పేట్ ఎస్సై సత్యశీల రెడ్డి క్రైం నంబర్ 73/2021 కింద కేసునమోదు చేసి, కోర్టులో ఛార్జ్ సీటు దాఖలు చేశారు. గురువారం కేసు పై ఇరువర్గాల వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి శ్రీరామ్ వినోద్ పై నేర నిరూపణ జరిగిందని, వినోద్ కు మూడేళ్ళ జైలుశిక్ష, మరియు వెయ్యి రూపాయల జరిమానా విధించారు.

# దళితుల హక్కులు, అభివృద్ధి కై పోరాడుతున్న ఎమ్మెల్యే మర్రి సేవలు హర్షనియం

మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 9 (నినాదం) :** దళితుల పక్షాన అంకితభా వంతో పనిచేస్తూ, వారి హక్కులు అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సేవలను హర్ష నీయమని మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. దళితుల సంక్షేమం కోసం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కృషి కి గురువారం బోయన్పల్లి లోని ఎమ్మెల్యే కార్యలయం లో మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 119 వ జయంతి ఉత్సవాలు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని, ఈ సంవత్సరం ప్రభుత్వం జిల్లాస్థాయిలో అధికారికంగా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ వారు వేడుకలు నిర్వహించడానికి మల్కాజిగిరి లోని చింతల బస్తి ప్రాంతాన్ని ఎంపిక చేసి వారం రోజులుగా అధికారులను సమన్వయపరుస్తూ అలాగే మా సంఘం సభ్యులకు మీ అమూల్యమైన సలహాలు సూచనలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, దళితుల అభ్యున్నతికి చేస్తున్న కృషి విశేషంగా ప్రశంసనీయమైందని, చరిత్రలో తొలిసారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో నిర్వహించేలా చేసిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశాల్లో క్రమం తప్పకుండా పాల్గొంటూ ఎస్సీ,ఎస్టీ కేసులపై దళితుల తరపున ధైర్యంగా పోరాడుతూ, పోలీసు ఉన్నతాధికా రులను కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేస్తూ, దళితవాడ ల్లో "సివిల్ రైట్స్ డే(పౌర హక్కులపై)" కార్యక్రమాలను నిర్వహిస్తూ హక్కులపై అవగాహన పెంపొందించడమే కాకుండా, అధికారు లను నేరుగా ప్రజల వద్దకు తీసుకువచ్చే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తూ, విద్యా రంగంలో దళిత పిల్లలకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా మార్గనిర్దేశనం చేస్తున్నారని, కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ, అర్హులైన వారికి ప్రోత్సాహకాలు అందజేయడం ద్వారా సమాజంలో సమానత్వం, సౌహార్దత పెంపొందించే దిశగా ముందడుగు వేస్తున్నారని, అన్యాయాలకు, గురై ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేసిన బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటూ, వారికి భరోసా కల్పిస్తున్నారన్నారు. నిస్వార్థ సేవ చేసిన దళిత నాయకులను గుర్తించి సముచిత గౌరవంతో లిదళిత రత్నలి అవార్డులను అందజేస్తూ, వారి సేవలకు విలువనిచ్చే సరికొత్త సంప్రదాయాన్ని నెలకొల్పారని, మల్కాజిగిరి ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# డంప్ యార్డు సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

**కరీంనగర్ అభివృద్ధిపై విమర్శలు అనవసరం**

**డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం):** కరీంనగర్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రతిపక్ష పార్టీలపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేరు ప్రస్తావించకుండా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయాలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన వ్యాఖ్యానించారు. నగర ప్రజలు బండి సంజయ్ నాయకత్వంపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీకి అధికారాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. పాలకవర్గం ఏర్పడి రెండు నెలలు కూడా గడవక ముందే అసత్య ప్రచారాలు చేస్తూ విమర్శలు చేయడం తగదని అన్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ నేతృత్వంలో పాలనను సవ్యంగా నడిపిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.గతంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలనలో కరీంనగర్ పరిస్థితి ఎలా ఉండేదో, బండి సంజయ్ ఎంపీగా ఎన్నికైన తర్వాత నగరం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్ వంటి పథకాల ద్వారా అభివృద్ధి సాధించామని గుర్తుచేశారు.డంప్ యార్డు సమస్య గత ప్రభుత్వాల కాలంలోనే ఏర్పడిందని, దానిని పరిష్కరించేందుకు ప్రస్తుత పాలకవర్గం కట్టుబడి ఉందని తెలిపారు. మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణానికి ముందు డంప్ యార్డు తొలగింపు, డ్రైనేజీ మార్గాల మార్పు వంటి అంశాలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తున్నప్పటికీ వాటి వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రతిపక్ష నాయకులకు హెచ్చరించారు. పాలకవర్గం పారదర్శకంగా, అవినీతి రహితంగా పనిచేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని సునీల్ రావు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో 24వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి, 47 వ డివిజన్ కార్పొరేటర్ గాజ శివరాం-రామ, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం ప్రకాష్-లక్ష్మి, 48వ డివిజన్ కార్పొరేటర్ కర్రె అనిల్-పద్మ, 41 వ డివిజన్ కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్-రేణుక, 42వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం మొండయ్య-లక్ష్మి, 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు,4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్,39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్,22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి,63వ డివిజన్ కార్పొరేటర్ దేశ శిల్ప వేదం,13వ డివిజన్ కార్పొరేటర్ తేల లక్ష్మి-రమేష్ మరియు బిజెపి నాయకులు పండుగ నాగరాజు, కుంభం అనిల్,హమీద్, కాజా,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్దసాని దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

**ఘనంగా ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహ విష్కరణ**

**ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేతకు నేతల నివాళి**

**పభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్యే కవ్వంపల్లిసత్యనారాయణ**



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మం డలం సదాశివపల్లి జంక్షన్ వద్ద మాజీ మంత్రి, దివంగత నాయకుడు ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ వర్ధంతిని పురస్క రించుకుని ఆయన కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్క రించారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుతో పాటు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లా డుతూ, దామోదర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు విశిష్ట నాయకత్వం వహించారని, అనేక మందిని ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దారని తెలిపారు. రైతులు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రత్యేకమనీ గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసిక ట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనా రాయణ మాట్లాడుతూ, దామోదర్ రెడ్డి ప్రజల పక్షపాతి నాయకుడని, ఆయన నాయకత్వం ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సామాజిక సమాన త్వానికి కట్టుబడి పనిచేసిన ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్, మానకొండూరు, పెద్దపల్లి, కరీంనగర్ నియోజకవర్గాల నుంచి భారీగా అభిమానులు, నాయకులు హాజరై నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్లు సత్తు మల్లేశం, అంతటి అన్నయ్య గౌడ్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్ల య్య, రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతుపల్లి ఎల్లయ్య, హుజురా బాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్ద సాని పురుషోత్తం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కరీంనగర్ మేయర్, డిప్యూటీ మే యర్, వివిధ పార్టీల నాయకులు, వ్యవ సాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొ రేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, పుప్పాల రఘు , దామోదర్ రెడ్డి అభిమానుకు, పార్టీ నాయకులు, మామిడాలపల్లి ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొహిసినా కిద్వాయ్ మృతి పట్ల తీవ్ర సంతాపం



**మెట్ పల్లి ఏప్రిల్ 9 ( నినాదం):** మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మొహిసినా కిద్వాయ్ మరణం కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు తీరని లోటని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ బాపూజీ తెలిపారు. పట్టణంలో గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.స్వర్గీయ ప్రధానమంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ మంత్రివర్గాల్లో కేంద్ర మంత్రిగా పనిచేసిన కిద్వాయ్ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలకు అండగా నిలిచిన నాయకురాలిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. దేశ ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణం లోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందుకు 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో ప్రజల్లోకి వచ్చి తీరా అధికారంలోకి వచ్చాక రైతులకు ఎకరానికి రైతు భరోసా 15 వేల రూపాయలు. ప్రతి పసలుకు ?7500 రూపాయలు ఇస్తామని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచిపోయి ఎకరానికి 6000 రూపాయలు మాత్రమే రైతు భరోసా ఇస్తున్నారు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటుతున్న ఇప్పటివరకు ఐదు పసలకు ఇవ్వవలసింది రెండు పసలకే రైతు భరోసా ఇచ్చారని మూడో పసలకు ఎంత భూమి ఉన్నా గాని 6000 రూపాయలు ఇచ్చారు తక్షణమే 7500 చొప్పున రైతు భరోసా నిధులు మొత్తం రైతుల అకౌంట్లో జమ చేయాలని అన్నారు. మరియు కౌలు రైతుల రైతు భరోసా, మరియు భూమిలేని నిరుపేదలకు 6000 రూపాయలు ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రైతన్న సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్ యాదవ్, కోడిమల వెంకటేష్, ఇమ్మడి దేవేందర్, మిడిదొడ్డి జనార్దన్, కనకం అంజయ్య, పోడిసేటి ప్రభ శంకర్, నరేష్, పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో వైభవంగా 'డీకే డీఎల్' వేడుకలు

**-విద్యార్థులే దేశాభివృద్ధికి మూలస్తంభాలు**





**హుస్నాబాద్ ఏప్రిల్ 09(నినాదం):** హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడలు, విద్య మరియు క్రమశిక్షణలో అగ్రగామిగా నిలుస్తూ విజయపథంలో దూసుకుపోతోంది. ఈ కళాశాలలోని సివిల్ మరియు ఈఈఈ విభాగాలు విజయవంతంగా తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా 'టెక్నిర్వాణ', 'గ్రిడ్ స్టోమ్' శీర్షికలతో 'డీకే డీఎల్' (ఐఖఐూ) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తొమ్మిదేళ్ల ప్రయాణంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యకు మరియు ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేసిన ఘనతను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి పంచదార శ్రీదేవి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ వేడుకలకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గోవర్ధన్ మరియు సిహెచ్. మధుసూదన్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సాంస్కృతిక మరియు సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. జీవితాన్ని ఒక సవాలుగా తీసుకుని, విద్యార్థి దశలో ఉత్సాహంగా శ్రమించి చదువుకుంటే భవిష్యత్తులో స్థిరపడతారని, ఈ వయసులో నిర్లక్ష్యం వహిస్తే జీవితాంతం ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యార్థులను హెచ్చరించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుంటూ తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని సూచించారు.కార్యక్రమ కోఆర్డినేటర్‌గా టి. శ్రీను వ్యవహరించగా, వివిధ విభాగాల హెచ్ఓడీలు ఏ. ఇందు, బి. గీతారాణి, ఓఎస్. వెంకటేశంలతో పాటు ఉపన్యాసకులు మహ్మద్ వహీద్, అర్జునయ్య, మహేష్ కుమార్, రాధిక, రవికిరణ్, మోహన్ నాయక్, స్వాతి, రాజు, సతీష్, ప్రశాంత్, ప్రవీణ్ మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగన్‌వాడీల బలోపేతానికి చర్యలు

**-టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ**

**-మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం )** గురువారం జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. టీఎన్జీవో భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై 175 మొబైల్ ఫోన్లు, 17 రిట్రోఫిట్ చేసిన మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల కోసం అభివృద్ధి కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందజేశారు. చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పోషణ అభియాన్ ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. నగరంలోని 35 అంగన్‌వాడీ కేంద్రాలకు వసతి సదుపాయాల కోసం ఒక్కొక్కటికి లక్ష రూపాయల చొప్పున మొత్తం 35 లక్షలు మంజూరు చేసి అవసరమైన వస్తువులు సమకూర్చినట్లు వివరించారు.ప్రభుత్వ పథకాల అమలు, డేటా నమోదు సులభతరం చేయడానికి టీచర్లకు నూతన స్మార్ట్ ఫోన్లు అందించామని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, గర్భిణీలు, బాలింతల వివరాలు నమోదు చేయడంలో ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. దివ్యాంగుల స్వయం ఉపాధి, ప్రయాణ సౌలభ్యం కోసం ప్రత్యేక వాహనాలు అందించినట్లు తెలిపారు.అంగన్‌వాడీ టీచర్లు ఆధునిక సాంకేతికతను వినియోగించి శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, సీడీపీవో సబితా, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ






**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం):** రాజకీయాల్లో ప్రజల అవసరాల కోసం పనిచేసి కరీంనగర్ జిల్లా టైగర్ గా,నమ్మకానికి, విశ్వసనీయతకు మారు పేరు తెచ్చుకున్న మహా నాయ కుడు ముద్దసాని దామోదర్ రెడ్డి అని హుజురా బాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున కరీంనగర్ పట్టణ శివారులోని సదాశివపల్లిలో పెద్దపల్లి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆధ్వర్యంలో ఆయన 14వ వర్ధంతి సందర్భంగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ముద్దసాని దామోదర్ రెడ్డి గురించి జిల్లాలో తెలియని వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదని,వ్యక్తిగతంగా మా కుటుంబానికి,మా తాత వొడితల రాజేశ్వర్ రావు కు చాలా దగ్గరి వ్యక్తి అని,వారి నుండి మా లాంటి యువతర నాయకులం నేర్చుకోవాల్సింది చాలా ఉందని, వారి ఆశయాలకు అణుగుణంగా ప్రజా జీవితంలో పనిచేస్తామని, హుజూరాబాద్ నియోజక వర్గంలో దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రణవ్ తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో పెద్దపల్లి శాసన సభ్యుడు విజయ రమణారావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోనే కాదు రాష్ట్ర స్థాయిలో దామోదర్ రెడ్డికి అభిమానులు ఉండేవారని, వారి తర్వాత ఆ ప్రాంతానికి నాయకత్వం వహించే నాయకుడిగా వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్,కరీంనగర్ మేయర్ శ్రీనివాస్, సుడా చైర్మెన్ కోమటరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేష్, దామోదర్ రెడ్డి అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నాయకుడు ముద్దసాని

**ఘన నివాళులు అర్పించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్**



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కమ లాపురం బుల్లోడుగా పేరు పొంది దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శిష్యుడిగా తెలు గుదేశం పార్టీలో మంత్రిగా సేవలందించిన డైనమిక్ లీడర్ ముద్దసాని దామోదర్ రెడ్డి అని కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. మానకొండూర్ గ్రామం వద్ద గురువారం డైనమిక్ లీడర్ ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ, అప్పటి కమలాపూర్ నియోజకవర్గంలో ఎదురులేని నాయకుడిగా ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలిచిన లీడర్ దామోదర్ రెడ్డి అని కొనియాడారు. ఆ రోజుల్లో రాజకీయాలకు నూతన ఒరవడిని సృష్టించాడని ఎంతోమంది యువకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి వారికి బంగారు భవిష్యత్తును అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీని తనను నమ్ముకున్న నాయకులకు వెన్నంటి ఉండి ఏ కష్టం వచ్చినా ఆదుకునే మనస్తత్వం గల నాయకుడు దామోదర్ రెడ్డి అని అన్నారు. తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది దామోదర్ రెడ్డి అని ఆయన సలహాలు సూచనలతోనే రాజకీయాల్లో ఈ స్థాయికి వచ్చానని ఆయన లేని లోటు బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ఎలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపర్తి అఖిల్ గౌడ్ జోడు కుమారస్వామి బిట్ల రాజేందర్ తదితరులు ఉన్నారు.

## ఆర్‌ఓబి పనులను పరిశీలించిన అధికారులు



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం) :** దక్షిణ మధ్య రైల్వే లైన్ విస్తరణ అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు. గురువారం రైల్వే లైన్ లెవెల్ క్రాసింగ్ లైన్లో వద్ద ఆర్‌ఓబి ఏర్పాటు చేయుటకు అధికారులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఎల్ సి 20 లెవెల్ క్రాసింగ్ జమ్మికుంట మడిపల్లి క్రాస్ రోడ్డు ఎల్సి 25 లెవెల్ క్రాసింగ్ బిజిగిరి షరీఫ్ పాపయ్యపల్లి గ్రామ క్లాసు రోడ్డు వద్ద ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించినట్లు జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ శంకర్ జిపిఓ మేక మల్ల తిరుమల వెంకటేష్ పాపయ్యపల్లి సర్పంచ్ నిర్మల బాబురావు పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ సిబ్బంది రోడ్డు సెక్టర్ రైల్వే భూ సేకరణ నిపుణులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులతో మున్సిపల్ చైర్మన్ సమావేశం

**విధి నిర్వహణలో సమయపాలన పాటించాలి**

**కార్మికుల సంక్షేమం మాకు ముఖ్యం..**


**చైర్మన్ ప్రశాంత్‌కుమార్**



**జమ్మికుంట, ఏప్రిల్ 9 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో ఉదయం పారిశుద్ధ కార్మికులతో సమావేశమైన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ కార్మికులకు పలు సూచనలు సలహాలు చేశారు. తమకు కేటాయించిన వార్డుల్లో సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా వార్డు కౌన్సిలర్ల సూచనలు సలహాలు తీసుకుని పనులు చేయాలని వారికి అందుబాటులో ఉండాలని తెలిపారు. మీ సంక్షేమమే మాకు ముఖ్యమని వేసవి దృష్ట్యా ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని మీకు ఏ కష్టం వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మీకు కష్టం వస్తే అండగా ఉంటానని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు పట్టణ ప్రజలు సహకరించాలని మీ ఆరోగ్యం కోసం వారు అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని వారికి సహకరిస్తే వారు మరింత సేవలు చేస్తారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీటి వృధాను అరికట్టాలని మిషన్ భగీరథ వాటర్ ను ఉపయోగించుకోవడంలో ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని మీరు వాడుకున్న తర్వాత నీరు అవసరం లేకపోతే నల్లాలకు డమ్మీ తొడిగించాలని సూచించారు. ఎక్కడైనా నీటిని వృధా చేస్తే నల్ల కనెక్షన్ తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల విశ్వాసం గెలుచేలా వైద్య సేవలు అందించాలి

**-పల్లె దవాఖానను కలెక్టర్ పరిశీలన**



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఈ సంద ర్భంగా అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై అభిప్రాయాలు తెలుసుకు న్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా యా అని అడిగి వివరాలు సేకరిం చారు. వైద్యులతో సమావేశమై ప్రజలు మెచ్చే విధంగా సేవలు అందిం చాలని సూచించారు. అలా చేస్తేనే వైద్యులకు మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మ కం పెరుగు తుందని పేర్కొన్నారు. రోగులకు బాధ్యతాయు తంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో ని ఔషధశాల, బాహ్య రోగుల విభాగం తదితర విభాగాలను పరిశీలించిన కలెక్టర్, సమీపంలోని పల్లె దవాఖానను కూడా సందర్శించారు.

## ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్, మాజీ జిల్లా కార్యదర్శి ఎం.డి. ఇమ్రాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు నాయకులతో కలిసి ఎన్ఎస్‌యూఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. అనం తరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. తొలి జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌ను శాలువాతో సత్కరించారు.మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఎన్ఎస్‌యూఐ స్థాపించబడిందని తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, లౌకిక భావాలను పెంపొందించడం సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్ఎస్‌యూఐ ద్వారా అనేక మంది నాయకులు ఉన్నత పదవులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని, భవిష్యత్తులో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చైతన్యంతో ముందుకు సాగా లని పిలుపునిచ్చారు. ఎండి తాజ్, పత్తి మధుకర్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, పర్వ త మల్లేశం, వరాల నర్సింగం, మాజీ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుర్రం వాసు, పల్లి వెంకట్ రమణ రెడ్డి, సనత్ రెడ్డి,పెదపెల్లి గోపాల్ పాల్గొన్నారు.

# న్యూరో ఎండోస్కోపీతో కొత్త జీవితం

**కరీంనగర్ రోగికి విజయవంతమైన చికిత్స**

**మెదడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన మెడికవర్ వైద్యులు**

**న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ శిఘాకొల్లి**




**కరీంనగర్, ఏప్రిల్ 9(నినాదం )** కరీంనగర్ జిల్లాకు చెందిన మధ్యవయస్కుడు ఏళ్లుగా మెదడు సంబంధిత సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పలు శస్త్రచికిత్సలు చేయించుకున్నప్పటికీ ఉపశమనం పొందలేకపోయాడని మెడికవర్ సికింద్రాబాద్ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ శిఘాకొల్లి అన్నారు. గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, రోగి మెదడులో ద్రవం అధికంగా పేరుకుపోయే "హైడ్రోసెఫాలస్" సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ సమస్య వల్ల తీవ్రమైన తలనొప్పి, అలసట, అధిక నిద్ర, రోజువారీ పనులు చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపించాయి. ఇప్పటివరకు అతనికి అనేకసార్లు షంట్ శస్త్రచికిత్సలు చేసినా, అవి పదేపదే పనిచేయకపోవడం, ఇన్ఫెక్షన్లు రావడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. దీంతో రోగి కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. చివరికి నిపుణులైన వైద్యులను సంప్రదించగా, రోగి గత వైద్య చరిత్రను పరిశీలించిన అనంతరం న్యూరో ఎండోస్కోపీ విధానంతో శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఈ పద్ధతిలో మెదడులోని ద్రవం సహజంగా ప్రవహించేలా కొత్త మార్గాన్ని సృష్టించి, బయటి గొట్టాల అవసరం లేకుండా సమస్యకు పరిష్కారం చూపించారు.సూక్ష్మ రంధ్రం ద్వారా నిర్వహించిన ఈ శస్త్రచికిత్స విజయవంతమై, రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడింది. గత నాలుగు నెలలుగా ఆయన సాధారణ జీవితం గడుపుతున్నారు.వైద్యులు తెలిపిన ప్రకారం, హైడ్రోసెఫాలస్ వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే క్లిష్టతలను నివారించవచ్చు. ఆధునిక న్యూరో ఎండోస్కోపీ విధానాలు పునరావృత శస్త్రచికిత్సల అవసరాన్ని తగ్గించి శాశ్వత పరిష్కారం అందించగలవని పేర్కొన్నారు.ఈ ఘటన, ఆశలు కోల్పోయిన ఒక కుటుంబానికి కొత్త వెలుగును నింపడమే కాకుండా, నరాల సంబంధిత వ్యాధులపై అవగాహన అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది. అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో రోగి బంధువులు, మెడికవర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెంలో 648 సైకిళ్ల పంపిణీ**
**ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు**
**జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం**



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 9: (నినాదం )**

విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని టీజీఎస్‌డబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించే చిన్న బహుమతి అని అన్నారు.విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం సాధ్యమని, ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా ఆధునిక సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల నిర్మాణం వేగంగా జరుగు తోందని చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించను న్నట్లు తెలిపారు. వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు చెప్పారు. ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని చెప్పారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు.ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయని, ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్ఆర్ఎస్ హాజరులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సంబంధం కుదిరింది..
# ముహూర్తం ముందుంది!

## బీఆర్ఎస్‌లో చేరనున్న జీవన్ రెడ్డి.. జీవన్ రెడ్డితో కేటీఆర్ రెండు గంటల పాటు మంతనాలు

**భారీగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులు.. తోపులాటలో జర్నలిస్ట్‌కు గాయాలు**

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 9 నినాదం**

అధికార కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి బి ఆర్ఎస్ లో చేరికకు లైన్ క్లియర్ అయింది. బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి గురువారం జీవన్ రెడ్డి ఇంటికి వచ్చారు. కేటీఆర్ ను జీవన్ రెడ్డి సాధారణంగా ఆహ్వానించి ఇంట్లోకి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేలు కేటీఆర్ జీవన్ రెడ్డి కలిసి 2 గంటలకు పైగా మంత్రాలు జరిపారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ తో చర్చించి జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత స్థానం కల్పించడంతోపాటు చేరిక తేదీని ప్రకటిస్తామని చెప్పారు . మధ్యాహ్నం మూడు గంటలకు జీవన్ రెడ్డి ఇంటికి చేరుకున్న కేటీఆర్ కు జీవన్ రెడ్డి అభిమానులు రైతులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేటీఆర్ కారు దిగడంతోనే జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపు తోపులాట జరగడంతో ఓ జర్నలిస్టు కాలు విరిగింది. జర్నలిస్టును స్థానిక ఆసుపత్రిని తరలించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తల అభిమానులను కట్టడి చేసి పోలీసుల పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు. రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్ సుంకె రవిశంకర్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ దావ వసంత తుల ఉమా, గండ్ర నళిని,మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలకు దరఖాస్తులు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 9 (నినాదం)**



దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026–27కు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నందు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు 2026–27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల కోల్పోయిన అనాధ బాలికలు, నిరాశ్రయులు, చైల్డ్ హోమ్స్/మహిళా సంస్థలలో ఉన్న బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధితులు మరియు దివ్యాంగ బాలికలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సంస్థలో సివిల్,ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, సెమీకండక్టర్ టెక్నాలజీ,ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం సీట్లలో 70% సీట్లు అనాధ మరియు నిరాశ్రయ బాలికలకు అలాగే 3% సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు. అర్హతగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని,పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొ న్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం,సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్, టీసీ,అధ్యయన ధృవీకరణ పత్రం,పదవ తరగతి మార్కుల మెమో ఈనెల 25 లోగా సమర్పించాలన్నారు. వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్ లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ కఠిన ఆదేశాలు

**అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు సమన్వయ చర్యలు**
**ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి**
**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 9 ( నినాదం)**

జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇసుక తవ్వకాల అనుమతులు జరగాలని, ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ అమరేందర్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఇసుక రీచ్‌ల వద్ద అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక తవ్వకాల అనుమతులు, రవాణా, ప్రభుత్వ ఆదాయం పెంపు, అక్రమ తవ్వకాల నియంత్రణపై సమగ్రంగా చర్చించి కఠిన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇసుక బుకింగ్ పూర్తిగా ఆన్లైన్ విధానంలో "మన ఇసుక వాహనం" యాప్ ద్వారానే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ బుకింగ్ అనుమతించబడదని స్పష్టం చేశారు.జిల్లాలోని పలు మండలాల్లో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలపై వచ్చిన దరఖాస్తులను పర్యావరణ అనుమతుల ఆధారంగా పరిశీలించి, తెలంగాణ మినరల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరిగేలా అనుమతులు ఇవ్వాలని సూచించారు. అలాగే ఇసుక తరలింపుకు దరఖాస్తు చేసిన వాహనాల ద్వారానే రవాణా జరగాలని, వాహన రిజిస్ట్రేషన్ నెంబర్, డ్రైవర్ లైసెన్స్ తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.గ్రామాల్లో ఎక్కడైనా సమస్యలు లేదా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడితే తప్పనిసరిగా పోలీసుల సహాయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇటీవలే కలెక్టర్ ఇసుక రీచ్ ల వద్ద పరిశీలించిన సందర్భంలో అక్కడ గుర్తించిన పలు అంశాలను కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి వాటిని వెంటనే పరిష్కరించి ఇసుక సజావుగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆఫ్‌లైన్ విధానంలో ఇసుక తరలింపులు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్ జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి

## సుప్రియను అభినందిస్తూ సమంత పోస్ట్



కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకిత భావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాకబస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.

NINADAM CINEMA

# తిరుమల శ్రీవారి సేవలో నయనతార దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ నటి నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు దర్శించుకున్నారు. వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన వారు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల నయనతారతో ఫొటోలు దిగేందుకు అభిమానులు పోటీపడ్డారు.




# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక



భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువ సామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్



ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది.

# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్టైల్‌లో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.





# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ

రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేక గీతాన్ని త్వరలోనే తెరకెక్కించనున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్



అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుకలో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది.ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుకపైస్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787